నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 29, ఫిబ్రవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

# భూసేకరణ పనులు వేగవంతం చేయండి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో భూ సేకరణ ప్రక్రియపై రెవెన్యూ,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఇరిగేషన్, సింగరేణి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ మొదటి, రెండవ, మూడవ దశ ప్రాజెక్టులకు భూసేకరణ, పులుసుబొంత ప్రాజెక్టు, బి టి పి ఎస్ రైల్వే లైన్ మణుగూరు కరకగూడెం గ్రామాల ప్రజల ఆర్ అండ్ ఆర్ తదితర అంశాలపై చర్చించారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

-టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొన్న నేత



4 లో..

## టేబుల్ టెన్నిస్ లో సత్తా చాటిన జిల్లా వాసి రియాజ్



4 లో..

## సిఆర్‌పి ప్రాణదాత కానిస్టేబుల్ నాగ ముత్యంను అభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్..



2 లో..

## ఆనాటి పంతులమ్మ...నేటి ప్రథమ మహిళా

-సైన్స్ డే సందర్భంగా విద్యార్థులతో మమేకమైన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

-ఆనాడు చదువులు చెప్పే తల్లిగా ఈనాడు పట్టణ ప్రథమ పౌరురాలుగా

కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్)- నేషనల్ సైన్స్ డే సందర్భంగా మేదరబస్తీలోని కొత్తగూడెం మోడల్ స్కూల్ సైన్స్ఫేర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ పాల్గొని పిల్లలని ఎంతగానో ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటుచేసిన సైన్స్ నమూనా కార్యక్రమాన్ని విద్యార్థులు తయారు చేయబడిన సైన్స్ ప్రాజెక్ట్స్ ను ఉపాధ్యాయులు అధ్యాపక బృందంతో కలిసి వీక్షించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని వారిని అభినందించారు.



2 లో..

# వేగవంతం చేయండి



సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ భూసేకరణలో

పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు రైతులతో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, నివేదిక సమర్పించాలని అధికారులను, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ భూ నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం 75 కోట్లు సాధ్యమైనంత త్వరగా చెల్లించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు పెండింగ్లో ఉన్న దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో గల ఎనిమిది గ్రామాలను భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వారంలోపు నివేదికను భద్రాచలం ఆర్డీవోకు అందజేయాలని తాసిల్దారులను ఆదేశించారు. పులుసుబొంత ప్రాజెక్టు భూసేకరణన కు సామాజిక,ఆర్థిక సర్వే నిర్వహించి నివేదికను వారం రోజుల్లో భద్రాచలం ఆర్డీవోకు అందించాలని కరకగూడెం తాసిల్దారును ఆదేశించారు. బి టి పి ఎస్ రైల్వే లైన్ మణుగూరు,సమితి సింగారం, రామానుజవరం గ్రామాలలో భూసేకరణ సాధ్యమంత త్వరగా పరిష్కరించి రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా పూర్తి చేయవలసిన పనులు పరిహార చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్ , బిటిపిఎస్సి ఈ బిచ్చన్న, ఇరిగేషన్ ఈఈ అర్జున్, ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, ఎన్పిడిసిఎల్ ఎస్సీ రమేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమకుమారి, నేషనల్ హైవే ఈ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయ అధికారులు, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి పంతులమ్మ...నేటి ప్రధమ మహిళా..





పిల్లలు వారి ప్రదర్శనలను ఛైర్ పర్సన్‌కి చక్కగా వివరించారు .ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన సివి రామన్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు కనుక ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఆధునిక జీవితంలో సైన్సు లేని జీవితాన్ని ఊహించలేమని, ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది,, నడిపించేది సైన్స్ మాత్రమేనన్నారు. సి వి రామన్ మనదేశంలోనే చదువుకొని సైన్స్ లో తలమానికమైన పరిశోధనలు చేసి దేశ శక్తి సామర్థ్యాల్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి నోబెల్ గ్రహీత అని నేటి పోటీ ప్రపంచంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కనుక విద్యార్థుల్లో సృజనాత్మకత ఎంతో ముఖ్యమని దీనివల్లే దేశంలో నూతన ఆవిష్కరణలకు చేసే అవకాశం ఉంటుందన్నారు. సైన్స్ లో విద్యార్థి ఎప్పుడూ తెలివి కలిగి ఉండాలి తమ సామర్థ్యాల తో ముమ్ముందు కొత్త కొత్త ఆవిష్కరణలచే గొప్ప గొప్ప శాస్త్ర వేత్తలగా ఎదిగి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థితిలో చేరి శాస్త్ర సాంకేతిక రంగంలో కూడ దేశాన్ని ఎప్పుడూ అత్యున్నత స్థానంలో ఉంచాలని పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని వారన్నారు. కరస్పాండెంట్ బాలసాని. ఝాన్సీ రాజ్ మాట్లాడుతూ పిల్లలకి చదువులో, ఆటల్లో, తల్లిదండ్రుల విలువలు, మూలాలు నేర్పడంలో తమ పాఠశాల ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సత్యభామ, అజ్మీర సుజాత,ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మార్గదర్శిని హై స్కూల్లో ఘనంగా సైన్స్ ఫేర్





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణంలోని ఇంద్రనగర్,14 నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫేర్ ను ఘనంగా నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, ఆరవపల్లి రాధాకృష్ణ సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి జీవన విధానం సైన్స్ తోనే ముడిపడి ఉందని అన్నారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం "స్వదేశీ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్". భారత దేశ సమగ్ర అభివృద్ధిలో సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం తో పాటు, దేశీయంగా వివిధ వర్గాల పౌరులకు తమ దైనందిన జీవితంలో ఉపయోగపడేలా సైన్స్ ను, సైంటిఫిక్ రీసెర్చ్ ను ప్రోత్సహించడానికి ఈ థీమ్ కు రూపకల్పన చేశారన్నారు. మానవ సంక్షేమంలో శాస్త్రవేత్తల కృషి, విజయాలను గుర్తించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యం అని తెలిపినారు. ప్రపంచవ్యాప్తంగా సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన విధానాన్ని అర్థం చేసుకోవడం, అలాగే, ఈ రంగంలో మరింత కృషి చేయాల్సిన అంశాలను అన్వేషించి ఆ దిశగా కృషి చేయడం. తదితర మార్గాలు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఉన్న ఉత్తమ మార్గాలు అని తెలిపారు. అందులో భాగంగానే పాఠశాల విద్యార్థుల్లో దాగిఉన్న వైజ్ఞానిక నైపుణ్యతను వెలికి తీసి ప్రయోగాల ద్వారా ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థుల ప్రయోగాలు ఎంతో ఆలోచింప చేశాయన్నారు. అదే విధంగా విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం తదితర పోటీ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఒబల్లోజు వెంకన్న, గోపి భాస్కర్ శ్రీను,తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - కొత్తగూడెం సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రం నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నీటి వసతిని తనిఖీ చేశారు. పరీక్ష రాసే విద్యార్థులకు అన్ని గదుల్లో గాలి, వెలుతురు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వారికి ఏమాత్రం ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. మాస్ కాపీయింగ్ నిరోధించడానికి ప్రత్యేక స్క్వాడ్ టీమ్లు, అందుబాటులో ఉంచామని వివరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మొదటి సంవత్సరం10200, ద్వితీయ సంవత్సరం 9277 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, సింగరేణి ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, జిల్లా ఇంటర్మీడియట్ పరీక్ష కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## విజబుల్ పోలిసింగ్ తో నేరాల నియంత్రణ..





### రాత్రి గస్తీపై దృష్టి
### విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి
### రెండు నెలల వ్యవధిలో 4822 ఈ-పిట్టీ కేసులు నమోదు



ఖమ్మం సూర్య బ్యూరో..చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. వాహనాల తనిఖీలలో రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. ర్యాష్ డ్రైవింగ్ , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ఈ- పిట్టీ కేసులు నమోదు చెస్తున్నారు. ఈ ఏడాది రెండు నెలల వ్యవధిలో 4822 ఈ- పిట్టీ కేసులు నమోదు కాగా ఇప్పటికీ 1014 కేసుల్లో న్యాయస్థానం జరిమానా విధించడం జరిగిందన్నారు .మరో 3354 కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానిత వ్యక్తులు గాని, వాహనాలు గాని తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు.

సూర్య

గురువారం 29, ఫిబ్రవరి 2024

# కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన డైరెక్టర్



టేకులపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఇల్లందు ఏరియాలోని కోయ గూడెం ఉపరితలగనిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపరితల గని పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజువారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఏరియా జి.యం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో అవరోధాలు ఎదురవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏరియాకు కేటాయించిన వార్షిక లక్ష్యాన్ని అధికారులు,ఉద్యోగులు సమిష్టి కృషితో సాధించాలన్నారు. మ్యాన్ పవర్, యాంత్రిక శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ప్రతిరోజు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాలో నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు పునరంకితం అవ్వాలని అన్నారు.తదుపరివారు ఎల్.ఎస్.ఎన్ క్యాంపు క్యాంటీన్ ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న వసతులను కాంట్రాక్టు ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏరియా జి.యం.జాన్ ఆనంద్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, సర్వే అధికారి నాగేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మాట్లాడారు. సైన్స్ అనేది ఒక శాస్త్రీయ విద్య అని, మన జీవితాన్ని సుఖవంతం చెయ్యడానికి వ్యవసాయం, ఆరోగ్యం వంటి రంగాల్లో పురోగతి సాధించడానికి సైన్స్ ఉపయోగ పడుతుందని తెలిపారు. పకృతిలో దొరికే పదార్థాల గుణాలను ధర్మాలను అర్థం చేసుకొని వాటిని మన మేలుకు సైన్స్ ప్రభావం ఎంతో ఉందని తెలిపారు.

## జంక్ ఫుడ్స్ విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం

**-సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-విద్యార్థులు జంక్ ఫుడ్స్ తిని ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని ఇల్లందు ఏరియా సీనియర్ సేవా సమితి అధ్యక్షురాలు నిమ్మి జాన్ ఆనంద్ అన్నారు.సింగరేణి ఇల్లందు ఏరియా సేవ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన ఆహారంపై జరిగిన అవగాహన సదస్సులో నిమ్మి ప్రసంగించారు. సేవా కార్యకలాపాల వార్షిక క్యాలెండర్ ప్రోగ్రాం లో భాగంగా సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ పౌష్టిక ఆహారం అనేది మన శరీరానికి ఫిట్ గా ఉంచుతుందని, అలాగే సరైన మొత్తంలో పోషకాలు కలిగి ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జంక్ ఫుడ్ తీసుకోవడం వలన వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. పోషకాలతో కూడిన ఆహారం పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పాలు, తదితర ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. అలాగే పౌష్టిక ఆహారంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో (సీనియర్ పర్సనల్) సాయి స్వరూప్, ప్రధాన ఉపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు, సంగాల సుధాకర్, సేవా సెక్రెటరీ విజయ, సులక్షణ, సేవా మెంబర్స్, ట్రైనర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) పట్టణపరిధిలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో రూపురెడ్డి రమణారెడ్డి జ్యోతి దంపతుల కుమార్తె స్పందన సంపత్ రెడ్డి వివాహ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టైలర్స్ డే ని ఘనంగా నిర్వహించిన మండల కమిటీ



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో టైలర్స్ డే ని బుధవారం ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా ఎక్స్ ట్రైలర్స్ వెంకటేశ్వరరావుని, నూతన అధ్యక్షుడిగా పి.అజయ్, గద్దల వెంకటేశ్వర్లు, కార్యదర్శికొమరయ్య, సహాయ కార్యదర్శి ఎస్కే బాషా, ట్రెజరర్ ఏ ఆర్ కె రామకృష్ణ, కమిటీ సభ్యులు అంజిబాబు, అశోక్, కిరణ్, సుభాని, కాంతయ్య ,బాబురావు,లేడీస్ టైలర్స్, కుమారి వీరు నూతన కమిటీలో ఎన్నుకోబడ్డారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-డాక్టర్ జె. వి. ఎల్. శిరీష**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఈ నెల 25 న విడుదల చేసిన 73 తాత్కాలిక, ఒప్పంద ప్రాతిపదిక ఉద్యోగాల నియామక ప్రకటనకు అభ్యర్థుల నుండి విశేష స్పందన లభిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వి. ఎల్. శిరీష తెలిపారు. ఈ నియామకానికి ఇప్పటివరకు రెండు వేల కి పైగా దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ నియామకం జిల్లా సెలక్షన్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెరిట్ కం రోస్టర్ పద్దతిన జరుగుతుందని, ఈ ఉద్యోగాల కోసం ఔత్సాహికులైన అభ్యర్థులు ఎటువంటి దళారులను నమ్మి మోసపోవద్దని, అభ్యర్థి అర్హత పరీక్ష లో వచ్చిన మార్కులు, రోస్టర్ ఆధారంగా సెలక్షన్ పకడ్బంది గా జరుగుతుందని అన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు కి ప్రయత్నిస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, భద్రాద్రి కొత్తగూడెం ను లేదా మీ పరిధి లోని పోలీస్ స్టేషన్‌లో కాని ఫిర్యాదు చేయాలనీ అభ్యర్థులను కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

**-నిమిషం నిబంధన అమలుతో సకాలంలో సెంటర్లకు చేరుకున్న విద్యార్థులు**

**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ, అరబిక్ పేపర్1 పరీక్షలు జరిగాయి. ఒక్క నిమిషం అలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమన్న నిబంధన కారణంగా విద్యార్థులు ఉరుకులు పరుగులు తీసి సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ప్రథమ సంవత్సరం 148 మందికి,139 మంది విద్యార్థులు హాజరై 9 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కల్పన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాన్ని తాసిల్దార్ దొడ్డి పుల్లయ్య, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై షేక్ సైదా రావూఫ్ లు సందర్శించి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

## మహబూబాబాద్ ఎంపి కాంగ్రెస్ తనకే కేటాయించాలి



టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్) - మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తనకే కేటాయించాలని ఆశావహుడు, టిఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు మోకాళ్ళ శ్రీనివాసరావు డిమాండు చేశారు. టేకులపల్లిలో బుధవారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు ఉన్న ఆదివాసి కోయ సామాజిక వర్గం నుంచి ఆశిస్తున్నట్లు వెల్లడించారు. తాను ఉన్నత విద్యా వంతులు, సామాజిక నేపథ్యం ఉన్న వ్యక్తినాని, అలాగే పార్లమెంటు పరిధిలో అన్నీ ప్రాంతాల ప్రజలతో తనకు పరిచయం ఉన్నందున తన గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ అధినేత, అధిష్టానం ఆలోచించాలని ఆయన డిమాండు చేశారు. గత మూడు పర్యాయాలు లంబాడా సామాజిక వర్గం నుంచి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడం జరిగిందని ఈసారి విద్యావంతుడనైనా తాను కోయ సామాజిక వర్గం నుంచి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో మంచి పేరు ఉందని అన్నీ ప్రాంతాల ప్రజల మధ్య సత్సంబంధాలు కలిగి ఉండడం వల్లే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆ దిశగా ఆలోశించి తనకు టికెట్ కేటాయించాలని కోరారు.

# ఘనంగా జాతీయ సైన్స్ ఫేర్ దినోత్సవం

**-పాల్గొన్న యం ఎల్ ఏ జారే ఆదినారాయణ**





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఉన్న పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గీతాంజలి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సైన్స్ పరికరాలను తయారు చేసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని సైన్స్ పరికరాలను తయారుచేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ దిశలోనే విద్యార్థులందరూ వైజ్ఞానిక ప్రదర్శన విభాగంలోన కాక వివిధ రకాల సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. అంతేకాకుండా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు, క్విజ్ తదితర అంశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ వెంకటరత్నం, ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి, ఉపాధ్యాయులు ఎస్.కె మస్తాన్ వలి, పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

**- గుండాలలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ.**
**-సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా).**






**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీ పెట్రోల్ బంక్, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ మీదుగా గుండాల సెంటర్ కి చేరుకుంది. ఈ సందర్భంగా కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్ లు మాట్లాడుతూ సిపిఐ( ఎంఎల్) ప్రజాపందా, పిసిసి సిపిఐ( ఎంఎల్), సిపిఐ(ఎంఎల్)ఆర్ఐ మూడు విప్లవ పార్టీలు ఐక్యమై మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మం పట్టణంలో జాతీయ మహాసభలు జరుపుకొని భారతదేశంలోనే ఒక బలమైన విప్లవ పార్టీ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ గా ఆవిర్భవిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని, ఎన్నికల వాగ్దానాలన్నింటిని తుంగలో తొక్కిందని, ప్రతి రంగానికి సంబంధించిన ప్రజలపై ఎన్నో రకాల దాడులను చేస్తున్నదని, ముఖ్యంగా అనగారిన వర్గాల జీవనంపై వారి జీవన ఉపాధి పై దాడులు చేస్తున్నదని, ముస్లిం మైనార్టీలపై దాడులు మరింత తీవ్రతరం చేసిందని విమర్శించారు. మార్చి 3 తేదీన ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను, ప్రజా ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ మోటార్ సైకిల్ ర్యాలీలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పంథా) నాయకులు బొర్రా వెంకన్న, పూనెం మంగయ్య, తెల్లం రాజు, సనప కుమార్ దుగ్గి రియాజ్, ఈసం కృష్ణ, కోడూరి జగన్ మోకాళ్ళ ఆజాద్, పూనెం లక్ష్మన్న, ఈసం సింగన్న, యనగంటి గణేష్, వాగబోయిన మోహన్ రావు, పూనెం ప్రభాకర్, ఈసం లక్ష్మీనారాయణ, మోకాళ్ళ పోతయ్య, పూనెం సుధాకర్, ధరావత్ మోహన్ ,జాటోత్ గణేష్, కొమరం రంగన్న, వజ్జ ధర్మరాజు, ఈసం ప్రభాకర్, కుంజా నరేష్, మోకాళ్ళ పాపారావు, కుంజ నాగేష్, వట్టం కృష్ణ, స్వర్ణభాక సత్యం, ఈసం నరేష్, ఈసం ప్రభాకర్,సనప కిశెందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పి ప్రాణదాత కానిస్టేబుల్ నాగ ముత్యంను అభినందించిన ఎస్పి రోహిత్ రాజ్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – దమ్మపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మేడారంలో జరిగిన సమ్మక్క సారక్క జాతరకు బందోబస్తుకు వెళ్లి జాతరకు వచ్చిన 50 సంవత్సరాలు వృద్ధుడు గుండెపోటు వచ్చి ప్రాణాపస్మరక స్థితిలో ఉండడంతో అందుబాటులో ఉన్న నాగముత్యం గుండెపోటు వచ్చిన వృద్ధులకు సీఆర్పీ చేసి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ నాగముత్యంను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు వారి విధులలోనే కాకుండా ప్రజలతో స్నేహపూరితంగా మెలగాలన్నారు. నిత్యం ప్రజల కు సేవలందించడంలో ముందుండాలని అన్నారు సిఆర్పి విషయంలో ప్రతి ఒక్క పోలీస్ అవగాహన కలిగి ఉండాలని జిల్లా పోలీసు అధికారులకు సిఆర్పి శిక్షణ అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సాటివారి ప్రాణాలు కాపాడటంలో పోలీసులతోపాటు సామాన్య ప్రజలు కూడా సమయస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు.

## మహాత్మా గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను అరెస్టు చేయాలి



కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్న్యూస్)– సిద్దిపేట మండలం బక్రీ చెప్పాలా గ్రామం నందు మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య చుంచుపల్లి మండల అధ్యక్షులు వారణాసి సురేష్ బాబు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన నీచులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతిపితగా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ శాంతి మార్గంలో పయనించి ఎన్నో దేశాల నాయకులకు స్ఫూర్తిగా నిలిచారాని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా దుండగులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఈ ఘటనను కార్యదర్శి కోశాధికారులు ఆర్యవైశ్య నాయకులు, చుంచుపల్లి ఆర్యవైశ్య కమిటీ సభ్యులు ఖండించారు.

## వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**-టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొన్న నేత**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా ఎంజి రోడ్డులో ఏర్పాటు చేసిన టైలర్స్ డే ఉత్సవాల్లో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడాతూ వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్లు అబిద్, ఏ ఏ రహీం, రాంబాబు, ఇమ్రాన్, శంకర్, షఫీ, నాగరాజు, సుదర్శన్, మల్లేష్, గొనె సురేష్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ లో సత్తా చాటిన జిల్లా వాసి రియాజ్

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 25 ఆదివారం హైదరాబాద్లో జరిగిన 5వ వేటరన్స్ టేబుల్ టెన్నిస్ విభాగంలో భద్రాద్రి జిల్లా కొత్తగూడెం వాసి షేక్ రియాజ్ సింగిల్స్ విభాగంలో తనదైన స్థాయిలో ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి కైవసం చేసుకుని జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేశారు. గతంలో కూడా జాతీయ స్థాయిలో రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం సాధించారు. తన విజయం పట్ల టేబుల్ టెన్నిస్ సీనియర్ క్రీడాకారులు బట్టు ప్రేమ్ కుమార్, బల్లెం కన్న తదితరులు విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

### మంత్రి పొంగులేటి

కూసుమంచి సూర్య మేజన్ న్యూస్.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి చెందిన 19 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో నాలుగు అమలు చేసిందని మిగిలిన రెండు గ్యారెంటీలు మరికొద్ది రోజుల్లో అమలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని



ఘనపేశ్వర ఆలయం మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమాలు వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. మార్చి ఏడో తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతర జరుగుతుందని వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ప్రజల వద్ద నుండి సమస్యలు వినతి పత్రాలు సేకరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు శ్రీనివాస్ కిరణ్, లింగమూర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి బజ్జురి వెంకటరెడ్డి, మట్టే గురవయ్య, పె%శీ%ద్రా అంజయ్య, ఆఫీసుద్దీన్, సూర్యనారాయణ రెడ్డి , బెల్లంకొండ శరత్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, లింగారెడ్డి, బానోత్ సత్యం,మాజీ సర్పంచి చెన్నమోహన్ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, చోడవరపు కృష్ణారావు, భీష్మ చారి,పల్లెబోయిన శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పర్యావరణానికి ముప్పు

**సూర్య వైరా న్యూస్(ఫిబ్రవరి28):–** వ్యవసాయ వ్యర్థాలు పొలంలో కుళ్ళితే సేంద్రియ పదార్థం వృద్ధి చెంది భూమి సారవంతం అవుతుంది. రైతులు వద్ద పశుసంపద తరిగిపోవడం వలన భూమికి సేంద్రియ ఎరువు లభించడం లేదు.రసాయనిక ఎరువులు కంటే సేంద్రియ వ్యవసాయంతో భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.వ్యవసాయ యాత్రికరణ వలన కోత చేసిన పొలంలో వరి నూర్పు చేస్తున్నారు.వైరా మండల పరిధిలో గల ఆయా గ్రామాల్లో రబీ పంటలు వేసుకోవడానికి వీలుగా వరిగడ్డికి నిప్పు పెడుతున్నారు ఇది పొలానికి నష్టం కలిగిస్తుందని అధికారులు రైతులను హెచ్చరిస్తున్నారు.అగ్గి వలన వేడి భూమి లోపల పొరల్లోకి చేరి భవిష్యత్తులో వేసుకునే పంటలకు మొలక శాతం నాశనం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. వ్యర్థాలకు మంట పెట్టడం వలన భూతాపం పెరిగి పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.దేశ రాజధాని ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయవర్ధాలకు నిప్పు పట్టడం వలన వాతావరణ కాలుష్యం పెరిగిపోయి ఢిల్లీ వాసులను ఇబ్బంది పెడుతుందని గుర్తు చేస్తున్నారు.వ్యవసాయ వ్యర్థాలు పొలంలోనే కుళ్ళించే విధంగా రైతులను సమాయత్తం చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందని, ఇప్పటికైనా మండల పరిధిలో ఉన్న రైతులకు అవగాహన కలిగించి పర్యావరణానికి ముప్పు రాకుండా చూడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## నూతన వధువరులను ఆశ్వీరదించిన మంత్రి తుమ్మల,మంత్రి పొంగులేటి





**ఖమ్మం సూర్య బ్యూరో ..** రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి లో నూతన వధువరులను ఆశ్వీరదించారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య మనవరాలి వివాహం స్థానిక సీతారామ పంక్షన్ హాలు లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల,మంత్రి పొంగులేటి పాల్గొని వధువరులను ఆశ్వీరదించారు.అనంతరం తనను కలిసిన పలువురు రైతులు,పార్టీ నాయకులను కలిసి కాసేపు ముచ్చటించారు.వివిధ అంశాల పై సరదాగా మాట్లాడారు.ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, శాఖమూరి రమేష్, వెన్నపూసల శేఖరాములు,తుపాకుల వెలగొండస్వామి,వల్లాల రాధాకృష్ణ,బచ్చలకూరి నాగరాజు,మేకల వెంకటేశ్వర్లు,వంగవీటి నాగేశ్వరరావు,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షలు

### 11 మంది విద్యార్థులు గైర్హాజర్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...పెనుబల్లి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. పెనుబల్లి మండలంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, టేకులపల్లి గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్షలకు జూనియర్ కాలేజీలో 134 మంది, మోడల్ స్కూల్లో 168 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూనియర్ కాలేజీలో ఇద్దరు, మోడల్ స్కూల్లో 9 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరించ బడుతుందని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోనికి విద్యార్థులను అనుమతించారు.



## తుమ్మలపల్లి పల్లెదవాఖాన కు కుర్చీలు అందజేత



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తు సహకరిస్తుందని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అన్నారు.మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న పల్లెదవాఖాన కు15 కుర్చీలు డాక్టర్ కిన్నెర రాజేష్ కు అందించారు.గ్రామ ప్రజలు పల్లె ధవాఖానకు వచ్చే రోగుల సౌకర్యార్థం కుర్చీలు అందించినట్లు తెలిపారు.అంతేకాకుండా కొణిజర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల25 కుర్చీలు సమకూర్చామని అన్నారు.ట్రస్ట్ ద్వారా విద్య వైద్య రంగాలకు,పేద విద్యార్థులకు సహాయం చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కమటాల.రేణుక,గడల శ్రీనివాసరావు ,ఆశా కార్యకర్త సౌరకాయల కృష్ణవేణి పాల్గొన్నారు.పలువురు ట్రస్ట్ చైర్మన్ ను అభినందించారు.

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన.జెడి

### రైతులు పాడితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

### పశు సంవర్ధక శాఖ జెడీ వేణుమనోహార్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ రైతులు పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వేణుమనోహార్ సూచించారు.నేలకొండపల్లి మండలం లోని అప్పలనరసింహాపురం లో గోపాలమిత్ర ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిభిరం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు పశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ. పెంపకం ద్వారా ఆదాయం ను పొందవచ్చునని అన్నారు.వేసవి లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోపాలమిత్రల ద్వారా రైతు ఇంటికి పశు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అందించే రాయితీలను పొంది లబ్దిపొందాలను సూచించారు.పశువుల పెంపకం పట్ల రైతులు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అసిసెంట్ డెరెక్టర్ బాను,చెరువుమాదారం వైద్యశాల వెద్యాధికారి. డాక్టర్ బి.రాజు,గోపాలమిత్ర సూపర్వైజర్ శంకరయ్య, స్వరూప,గోపాలమిత్రులు నారాయణ,అంజనేయులు, వెంకటేశ్వర్లు, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు జాతీయ సర్వసభ్య సమావేశం

### జయప్రదం చేయాలని జాతీయ కమిటీ పిలుపు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...మాల మహానాడు జాతీయ కమిటీ సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు సోదే దేవిద్రాజు పిలుపునిచ్చారు. 29వ తేది గురువారం విజయవాడలోని రాజగృహ అమరావతిలో మాల మహానాడు జాతీయ కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ, విద్య ఉద్యోగ రిజర్వేషన్లు, ఎస్సీ కులాల అభివృద్ధి సంక్షేమం, జరగబోయే పార్లమెంట్ ఎలక్షనలలో మాల మహానాడు పాత్ర, కులం మతం పేరిట జరుగుతున్న దాడులు, సంఘ పటిష్టత వంటి అంశాలపై చర్చించి ముందుకు సాగే విధంగా మాల మహానాడు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని ఒక ప్రకటన ద్వారా జాతీయ అధ్యక్షులు దేవిద్రాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, మాల మహానాడు జాతీయ కమిటీ సభ్యులు పాల్గొని మాల మహానాడు సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి మేక తొట్టి కాంతయ్య, రాష్ట్ర అధ్యక్షులు తెల్లమల హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిట్ల పరం జ్యోతిరావు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జగడం సత్యనారాయణ తదితరులు పాల్గొననున్నారు.

## సింగరేణిలో కేజీబీవీలో ఘనంగా సైన్స్ డే..

### సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 28) సింగరేణి మండల కేంద్రములోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈ సందర్భంగా విద్యార్దులకు చిత్రలేఖన,వ్యాసరచన, ముగ్గుల పోటీలను నవ్రహిచారు.సైన్స్ మోడల్స్ ప్రదర్శన నిర్వహించారు. విద్యార్దులు సైన్స్ ప్రదర్శనలో వర్కింగ్ మోడల్ ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వీటిలో ప్రతిభ చూపిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో ఎస్వో జీ.స్నీసౌజన్య, ఉపాధ్యాయులు కే.కవిత, జీ.విజయ, మమత, ఎం.స్వాతి, సీహెచ్. ఝాన్సీ,జీ.అన్నపూర్ణ,ఎం. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక రూపొందించాలి

**రూ 187.86 కోట్లతో రూపొందించిన బడ్జెట్ అంచానాల కు ఆమోదం**

**నగర మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం,(సూర్య బ్యూరో)కార్పోరేషన్ ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టి కార్పోరేషన్‌లో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ ఆధ్యక్షతన సవరించిన 78.68 కోట్లకు ఆమోదం తెలిపారు. 2024-25కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.80.67 కోట్లు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. గ్రీనరీకి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించలన్నారు. మున్సిపల్ ఆదాయంకు సంబంధించి





బుధవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 2023 24 సవరణ 220.54 కోట్లు, 202425 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ రూ.187.86 కోట్లతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాబోయె ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి నగరాన్ని పరిశుభంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు కార్పోరేషన్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహా, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, నగర ప్రజల అవసరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం జరగుతుందన్నారు. 2023-24కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి పూర్తి స్థాయిలో అద్దెలను వసూలు చేసి ఆదాయం పెంపొందించు కోవాలన్నారు.కార్పోరేటర్లు నగరంలో త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంలో పారిశుధ్య వ్యవస్థను మరింత మెరుగుపర్చి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ( సిసియస్) సందర్శించిన పోలీస్ కమిషనర్






**ఖమ్మం సూర్య బ్యూరో**..నేరాల డిటెక్షన్‌లో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసియస్) మరింత సమర్ధవంతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసియస్) ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా నేరాలు, దొంగతనాలు/దోపిడీలు మొదలైన వాటిని గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరాస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సిసియస్ పోలీసులు చూపిన పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల చేధనలో కీలకంగా పనిచేసే సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాపర్టీ రికవరీ పైన సిసియస్ పోలీసులు దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవలి కాలంలో వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని పెర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్





ఖమ్మం, సూర్య బ్యూరో ఫిబ్రవరి 28: ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్యాధికారులు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి లను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు అందిస్తున్న వైద్యం, రాత్రి వేళల్లో అందుబాటులో ఉంటున్నది అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సౌకర్యాల కల్పనతో పాటు, స్పెషాలిటీ వైద్యుల కేటాయింపు చేసినట్లు తెలిపారు. గైనిక్, అనేస్తేషియా, చైల్డ్ ప్రత్యేక వైద్యులు ఉన్నట్లు ఆయన అన్నారు. ఆసుపత్రిలో 247 వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రజల్లో అవగాహన కల్పించాలని, స్పెషాలిటీ డాక్టర్ల పేర్లు ప్రదర్శించాలని, 247 వైద్యం అందుతుందని బోర్డులు ప్రదర్శించాలని తెలిపారు. నైట్ డ్యూటీ చార్ట్ పేర్లు, ఫోన్ నెంబర్లతో సహా ప్రదర్శించాలన్నారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ పూర్తి స్థాయిలో ఏర్పాటుచేయక పోవడంపై వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇడిడి క్యాలెండర్ పరిశీలించారు. ప్రసవాలు లక్ష్యం మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి గది తిరుగుతూ పరిశీలించారు. ప్రభుత్వం వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించుటకు అన్ని చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. శ్రీనివాస్, డా. కృప ఉషశ్రీ, తిరుమలాయపాలెం ఎంపిడివో శేషాద్రి, ఎంపిఓ రాజేశ్వరి, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో సైన్స్ డే కార్యక్రమం



ఆకట్టుకున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల వైజ్ఞానిక ప్రదర్శన



ఖమ్మం సూర్య బ్యూరో..తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధన, ప్రాజెక్టులను రూపొందించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిషిత శర్మ అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కారించుకొని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ ప్రదర్శనల పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన 91 ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు నాలుగు వందల మందికిపైగా విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చే ఆవకాశం వుందనన్నారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# అక్రమణ గురైన డొంకకు హద్దులు ఏర్పాటు

**కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న డిటిసిపిఓ ప్రసాద్**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రమైన ముదిగొండ తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ముదిగొండ రెవెన్యూ సర్వేనెంబర్ 49,50 మధ్య ఉన్న కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని డిటిసిపిఓ ప్రసాద్ బుధవారం సందర్శించారు.కబ్జాకి గురైన ప్రభుత్వ భూమి పరిశీలన హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు. ఈసందర్భంగా అక్రమార్కులు కబ్జా చేసిన భూమిని రిజిస్టర్ చేసి విక్రయించిన భూమిని ఆయన నిశితంగా పరిశీలించారు. ముదిగొండలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి భూమాఫియా, అక్రమార్కులు అనుమతి లేకుండా వెంచర్ వేసి, ఫ్లాట్లుగా రిజిస్టర్ చేసి విక్రయించుకొని దందా కొనసాగిస్తున్నారు. కబ్జా గురైన భూమిని రెవెన్యూ,పంచాయతీ అధికారులు కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు,బోర్డు ఈనెల 12న ఏర్పాటు చేసిన విషయం కూడా విధితమే.దీంతో రెచ్చిపోయిన అక్రమార్కులు రాత్రికి,రాత్రే హద్దులు,బోర్డును తొలగించారు. ప్రభుత్వ భూమిలో హద్దులు బోర్డు మాయం అనే విషయాని కలెక్టర్ దృష్టికి వెళ్లగా స్పందించిన కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు డిటిసిపిఓ ప్రసాద్ కబ్జా భూమిని సందర్శించి,పరిశీలించి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా లేఅవుట్లు వేసి ప్రభుత్వ భూమిని ఆక్రమించి,విక్రయించుకున్న అక్రమదారులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ భూమిని అక్రమించుకొని రోడ్లు వేసి ప్లాట్లుగా విక్రయించిన విషయంపై నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూములు అక్రమిస్తే జైలుగతేనన్నారు.ఆయన వెంట తహసీల్దార్ ఎర్రపాటి రామారావు,ఎంపిఓ పి సూర్యనారాయణ,ఆర్ఐ ఎస్కే వహీదాబేగం, మండల సర్వేయర్ ఉమామహేష్,పంచాయతీ కార్యదర్శి పి సంపత్ తదితరులు ఉన్నారు.

# పాలేరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**











**ఖమ్మం, (సూర్య బ్యూరో):** నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురం గ్రామంలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, తిరుమలాయపాలెం మండల కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక 30 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలానికి సంబంధించి 19 మంది కళ్యాణలక్ష్మీ/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసి, ప్రజల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో రూ. 2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి 87 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 3 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్, సైడ్ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జీవో 58 ద్వారా క్రమబద్ధీకరణ అయిన గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. డార్మెటరీ లోనే తరగతులు, అందులోనే వసతి పొందుతున్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు తరగతి గదులు అన్ని వసతులతో భవనాన్ని 9 నెలల్లో పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఇచ్చిన ప్రతి మాటను అమలు చేస్తుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలు లో భాగంగా, ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే 2 గ్యారంటీలు అమలు చేశామన్నారు. రాష్ట్రం లోని ఆడబిడ్డలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. 78 రోజుల్లోనే 17 వేల కోట్ల ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. పేదవారు వైద్యానికి ఇబ్బందులు పడవద్దని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ. 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. బుధవారం నుండి మరో రెండు గ్యారంటీల అమలు చేస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. 200 యూనిట్ల వరకు పేదవారందరికి ఉచిత విద్యుత్ అందించనున్నట్లు మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను ప్రజల వద్దకు పంపి 1.05 కోట్ల దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల ద్వారా ప్రజలు కోరుకునే సౌకర్యాలు అందజేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సమయంలో దరఖాస్తు చేయని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఇప్పుడు దరఖాస్తు చేయవచ్చని ఆయన తెలిపారు. ధరణి తో సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. 5.80 లక్షల దరఖాస్తులు పరిష్కరించలేక తిరస్కరించారని ఆయన అన్నారు. 2.45 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులు రాబోయే 10-15 రోజుల్లో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ఆడబిడ్డలకు రూ. 2500 ల భరోసా అందిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డులు అతిత్వరలో అర్హులకు అందజేస్తామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని గడపకు చేర్చే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ను అన్ని విధాల సౌకర్యాలతో అభివృద్ధి పరుస్తామన్నారు. ఖమ్మం పట్టణానికి 5 కి.మీ. దూరంలో వెంకటగిరిలో మంచి స్టేడియం రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు. ఇట్టి స్టేడియం వద్దనే భవిష్యత్ లో స్పోర్ట్స్ హాస్టల్, శాశ్వత సదుపాయాలతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. యువకుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, గిరిజన సంక్షేమ శాఖ చీఫ్ ఇంజనీర్ ఎం. శంకర్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు: పోలీస్ కమిషనర్



ఖమ్మం సూర్య బ్యూరో.. పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 16 వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అంక్షాలు అమలులో వున్నందున పరీక్ష కేంద్రాల పరిసరా ప్రాంతాలలోని 200 మీటర్ల వరకు ఉదయం 6:00 సాయంత్రం 6:00 వరకు ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## అడిషనల్ డీసీపీగా భాధ్యతలు స్వీకరించిన పీవీ.గణేష్



ఖమ్మం సూర్య బ్యూరో.. అడిషనల్ డీసీపీగా బుధవారం భాధ్యతలు స్వీకరించిన పివీ.గణేష్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల సీసీఆర్బీ ఏసీపీగా భాధ్యతలు నిర్వహించిన పీవీ గణేష్ అడిషనల్ డీసీపీగా ఉద్యోగున్నతి పొంది ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం భాధ్యతలు స్వీకరించారు.

## అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల

ఖమ్మం (సూర్య బ్యూరో):కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు మనవడి అన్నప్రాసన వేడుకలలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలో చల్లపల్లి గార్డెన్ ఫంక్షన్ హాల్ టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు మనవడి అన్నప్రాసన వేడుకలలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారులి పాల్గొని చి: అర్జున్ ఈశ్వర్ ను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సాధు రమేష్ రెడ్డి ,తుపాకుల ఎలగొండ స్వామి,రావూరి సైదబాబు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు..



## నా పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించవద్దు

**పోలీస్ అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం టౌన్ లో తన పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించవద్దనీ, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సాదు రమేష్ రెడ్డి ఖమ్మం ఎసిపి రమణమూర్తి ఖమ్మం ట్రాఫిక్ ఏసీపి శ్రీనివాసులు ట్రాఫిక్ సి. ఐ మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్ పరిక్షల నిర్వహణ సరళిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో)** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ప్రహారి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.

## పేటలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



### –ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు

అశ్వారావుపేట టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)– సివి రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అశ్వారావుపేటలో పలు పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ న్నత పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శనను ప్రధానోపాధ్యాయురాలు పి హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విజ్ఞానశాస్త్రం కీల పాత్ర వహిస్తుందని ప్రతి విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. స్థానిక సూర్య, మైనార్టీ గురుకులం, గౌతమి స్కూల్, జవహర్ విద్యాలయం పాఠశాలల్లో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. రామన్ ఎఫెక్టు, ఫోటో సింథసిస్, వివిధ రకాల కాలుష్యాలు, హైడ్రో ఎలక్ట్రికల్ డామ్, సూర్య కుటుంబం, పగలు రాత్రి ఏర్పడే విధానం, అగ్నిపర్వతాలు, ఇస్రో, పంటల పరిరక్షణ, ఎలక్ట్రిక్ సర్క్యూట్ వంటి ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, చలపతిరావు, మధుసూధనరావు, జివి ఆర్ ప్రసాద్, విష్ణుప్రియ, నాగరాజు, రజిత, రామకృష్ణ, అంజలి తదితరులు విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శనలు చేయుటలో కృషి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

## పేద ప్రజలు యువత బిజెపిని విశ్వసిస్తున్నారు : గుజ్జుల, మాదినేని

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – భారత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పేద కింది స్థాయి ప్రజల యువత విశ్వసిస్తున్నారని దేశంలో బిజెపి ప్రభుత్వంపై ఆదరణ పెరిగిందని దీంతో మూడోసారి ముచ్చటగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని తెలంగాణ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మాదినేని ధర్మారావు లు అన్నారు. బుధవారం పట్టణపరిధిలోని గోవింద్ సెంటర్ లోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి రూ 9 లక్షల కోట్లను ఇచ్చిందన్నారు. అంతేకాకుండా దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చారని 80 కోట్ల మందికి ఉచిత ఆహారాన్ని అందించిందని రాబోయే మరో 5 ఏళ్లలో పేద మధ్య తరగతి వారిని పూర్తి స్థాయిలోఅనేక సంక్షేమ పథకాలతో ఆదుకుంటుందన్నారు. దేశంలోని యువతను భారతీయ జనతా పార్టీ ఆకర్షిస్తుందని అంతర్జాతీయంగా భారతదేశ ము సూపర్ పవర్గా ఎందుకు కాకూడదని, అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం ఎందుకు మనుగడ సాగించలేకపోతున్నదని యువత ఆలోచిస్తుందని,యువత ఉద్దేశాలకు దేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం నాయకత్వం తప్ప మరో పార్టీకి అవకాశం లేదని యువత మధ్యతరగతి ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి రాజాసింగ్ ఒకే ఒక శాసనసభ్యులు ఉండేవాడని నేడు స్వతంత్రంగా 8 మంది బిజెపి శాసనసభ్యులు అసెంబ్లీలో ఉన్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు లోకసభ సభ్యులుగా బిజెపి అభ్యర్థులు ఉన్నారని, బిజెపి వైపు తెలంగాణ రాష్ట్ర ప్రజలు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. బిజెపిని ఓడించేందుకు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ కలిసి కుట్ర పన్నుతున్నాయని, వారి ఆటలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సాగవని తెలిపారు.బిజెపి నాయకత్వంలో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలోనూ, అభివృద్ధి పథంలో దూసుక పోయే అవకాశం ఎంతో ఉందని ఇతర దేశాల అది నేతలే పేర్కొంటున్నారని,రానున్న కాలంలో భారతదేశం సూపర్ పవర్ గా ఎదగబోతుందని ఇతర దేశాల వాళ్లే చెప్తున్నారని తెలిపారు. బిజెపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోతెలంగాణ రాష్ట్రం నుండి 17కు 17 లోకసభ సీట్లను పొందెందుకు అవిరలంగా కృషి చేస్తుందన్నారు. రాజకీయంలో పార్టీలకు విశ్వసనీత ఉండాలని లేనిపక్షంలో ఆ పార్టీలకు ప్రజల ఆదరణ ఉండదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రను ప్రారంభించామని ఈ సందర్భంగా ఇల్లందులో విజయ సంకల్ప యాత్ర సభను ఏర్పాటు చేశామన్నారు. నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలో వికసిత్ భారతదేశ లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర కొనసాగనుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సంభాషణలో విజయ సంకల్పయాత్ర జిల్లా ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు మావునూరు మాధవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల వెంకన్న, రేవల్ల నాగరాజు, నాలో సోమ సుందర్, యువ మోర్చా అధ్యక్షుడు సందీప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### –బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) విద్యార్థులు చిన్ననాటి నుండే కష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ అన్నారు. బుధవారం సారపాకలో బ్రిలియంట్ విద్యాసంస్థలలో జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన సి వి రామన్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు కనుక ఫిబ్రవరి 28న ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ డే గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటుచేసిన సైన్స్ నమూనా కార్యక్రమాన్ని బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేయబడిన సైన్స్ ప్రాజెక్ట్స్ ను ఉపాధ్యాయులు , అధ్యాపక బృందంతో కలిసి వీక్షించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుని వారిని అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి ఎన్ అర్ మాట్లాడుతూ ఈ ఆధునిక జీవితం లో సైన్సు లేని జీవితాన్ని ఊహించలేవని తెలిపారు. ఈ ప్రపంచాన్ని శాసిస్తుంది నడిపించేది సైన్సు మాత్రమే అన్నారు. సి వి రామన్ మనదేశంలోనే చదువుకొని సైన్స్ లో తలమానికమైన పరిశోధనలు చేసి దేశ శక్తి సామర్థ్యాల్ని ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి నోబెల్ గ్రహీత అని గుర్తు చేశారు. నేటి పోటీ ప్రపంచంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందింది కనుక విద్యార్థుల్లో సృజనాత్మకత ఎంతో ముఖ్యమని దీనివల్లే దేశంలో నూతన ఆవిష్కరణలకు చేసే అవకాశం ఉంటుందని అందుకొరకు సైన్స్ విద్యార్థి ఎప్పుడూ జిజ్ఞాస ను కలిగి ఉండాలి తమ సామర్థ్యాల తో ముమ్ముందు కొత్త ఆవిష్కరణలచే గొప్ప శాస్త్ర వేత్తలగా ఎదిగి భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థితిలో చేరి శాస్త్ర సాంకేతిక రంగంలో కూడ దేశాన్ని ఎప్పుడూ అత్యున్నత స్థానంలో ఉంచాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తునికాకు టెండర్లు వేసి ప్రూనింగ్ నులు చేపట్టాలి

### –సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగాతునికాకు గుత్తేదారులతో టెండర్లు వేయించి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం గుండాల రేంజ్ ఆఫీసులో డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల జడ్పిటిసి వాగబోయిన రామక్కలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు, ఇతర పేదలు రెండవ పంటగా భావించే తుని కాకు టెండర్లు వేయించి, ప్రూనింగ్ పనులు చేపటలని డిమాండ్ చేశారు.వన్య ప్రాణుల పరిరక్షణ పేరుతో ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం కుమ్మక్కై తునికాకు టెండర్లను ఆపటం సరికాదని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని తుని కాకు గుత్తేదారులను టెండర్లకు పిలిచి, ప్రూనింగ్ చేపట్టాలని, యాభై కాకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు,పార్టీ మండల కార్యదర్శి అరేం నరేష్, పర్శిక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, బానోతులాలు, వాగబోయిన బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్‌న్యూస్)–మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ ఐక్యత మహ సభలను జయప్రదంచేయాలని సంఘ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సభల విజయవంతానికై చేపట్టిన ర్యాలీని జెండాను ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ వినాయకపురం, వినాయకపురం కాలనీ, ఊట్లపల్లి, అశ్వారావుపేట నుండి సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యాలయానికి బైక్ ర్యాలీ చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు కంగాల కన్నయ్య అధ్యక్షత జరిగిన సభలో ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తుందని ఈ నేపథ్యంలో దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో మార్చి 3న జరుగు భారీ బహిరంగ సభను, ప్రదర్శనకు వేలాది మందిగా విప్లవ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కమిటీ సభ్యుడు ధర్మల శ్రీరాములు, పార్టీ మండల కమిటీ సభ్యుడు కారం మల్లేశు, కుంజా అర్జున్, బాడిస లక్ష్మణరావు, మడకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు

### –వృద్ధులకు పండ్లు పంపిణీ

అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)–అశ్వారావుపేట పట్టణంలో బుధవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గెస్ట్‌హౌస్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కుట్టుమిషన్ సృష్టికర్త ఎలియాస్ హెూవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టైలర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బ్లూమాన్ శ్రీను, విత్తం శ్రీలక్ష్మిలు మాట్లాడుతూ రెడీమేడ్ వ్యవస్థ వలన టైలర్స్ ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం టైలర్స్‌ను గుర్తించాలని కోరారు. ఈ క్రమంలో అశ్వారావుపేటలో టైలర్స్‌కు కమ్యునిటి హాల్ ఏర్పాటు చేయాలని, బ్యాంకల ద్వారా రుణాలు మంజూరి చేయాలని, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘానికి చెందిన గౌరవ అధ్యక్షులను మరియు అతిధులను శాలువాలతో సత్కరించారు. అనంతరం స్థానిక అమ్మసేవా సదనంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సయ్యద్ సలీమ్, బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, టైలర్స్ సంఘ ఉపాధ్యక్షులు పాత్రుని అప్పారావు, జాయింట్ సెక్రటరీ కొనకళ్ళ శ్రీను, కోశాధికారి అధికార్ల నాగరాజు, వేముల భవన్నారాయణ, పచ్చా సత్యనారాయణ, నోముల సత్యప్రసాద్, సాంబశివరావు, చింతయ్య, కాంతారావు, తాడేపల్లి సిద్ధు, మౌలాలి, మహిళ టైలర్స్ సుజాత, లక్ష్మీ, గుర్రాల స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## బవిరిశెట్టి రాము గీత దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు...



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రముఖ వ్యాపారవేత్త, స్నేహశీలి భవిరిశెట్టి రాము గీతారత్నం 32 వ పెళ్లిరోజు సందర్భంగా బుధవారం ఆయన స్నేహితులు, బంధువులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు పెళ్లిరోజు సందర్భంగా రాము గీతారత్నం దంపతులు తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని దర్శించుకొని ఏడుకొండల వాడి ఆశీస్సులు అందుకున్నారు. ఈ క్రమంలోనే భవిరిశెట్టి రాము స్నేహితులు బంధువులు దంపతుల శ్రేయస్సు కోరుతూ పట్టణంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు

## రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఆధ్వర్యంలో త్రాగునీరు ఏర్పాటు



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)ఐటీసీ రోటరీక్లబ్ ఆఫ్ ఇనభద్ర ఆధ్వర్యంలో సారపాకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి అవసరాల నిమిత్తం క్షేలం సంస్థ, హబెర్ కెమికల్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ను ఐటీసీ యూనిట్ హెడ్ ప్రవీణ్ శర్మ ఈ ఆర్వోప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి అవసరం ఎంతో ఉందని ఆ అవసరాన్ని గుర్తించి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంపట్ల రోటరీ సంస్థను అభినందించారు. ఐటీసీ రోటరీ క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయంత్ కుమార్ దాస్, కేవీఎస్ గోవిందరావు,ప్రెసిడెంట్ భాస్కరరావు, కార్యదర్శి కునిశెట్టి రాంబాబు, అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు .యాగి చంద్రశేఖర్, నాగమల్లేశ్వరరావు, సాయిరాం, ప్రతాప్, శ్రీను, రంజిత్, పాకాల దుర్గాప్రసాద్, సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి మహేష్ రెడ్డి మురళి, బసప్ప రమేష్, ఏసోబు, రోటరాక్ట్ ప్రెసిడెంట్ నీలి మురళి, చైతన్య, అరుణ్, సభ్యులు పాల్గొన్నారు.

## మామిడి పూత, పిందె రాలకుండా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – మామిడి పూత, పిందె రాలకుండా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి అని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న రైతులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా లో పలు మండలాలలో మామిడి తోటల ను పరిశీలించి రైతుల కు పలు మేలైన సూచనలు చేసినారు. పూత, పిందె రాలకుండా సకాలం లో నీరు పెట్టాలని, వేప నూనె తో పాటు సిఫార్సు చేసిన క్రిమి సంహారిక మందులు వాడాలని తెలిపారు. పిందె నాణ్యంగా రావడాని కి 13:0:45 లీటరు నీటికి 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. పండు ఈగ నివారణకు, కాయ నాణ్యత, నిగారింపు కు పిందెలు గచ్చ కాయ లేదా నిమ్మ కాయ సైజ్ లో వున్నప్పుడు ఫ్రూట్ బ్యాగింగ్ లాంటి ఉత్తమ పద్ధతులు పాటించాలని మామిడి రైతుల కు విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థినుల అభ్యున్నతే రోటరీ లక్ష్యం

-బూసిరెడ్డి శంకర్ రెడ్డి



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – వెల్టాన్ ప్రాజెక్టు పేరుతో రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సహకారంతో రూరల్ తెలంగాణ వ్యాప్తంగా 1000 మంది విద్యార్థినులకు 1000 సైకిళ్లు ఉచితంగా అందజేస్తున్నామని అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఆరుగురు విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు అందించినట్లు రాష్ట్ర రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ బూసిరెడ్డి శంకర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల అభివృద్ధి కోసం తమ రోటరీ సంస్థ రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, అందులో భాగంగానే నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోట శరణ్య, మద్దిబోయిన అనుశ్రీ, చెక్క సంగీత,గోనెల సంజన, కోట నిహారిక, ఉరుసు రూపలకు ఆరు సైకిళ్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. విద్య, వైద్యం,ఆరోగ్యం, సాగునీరు, తాగునీరు, పర్యావరణ పరిరక్షణ, తల్లిపిల్లల సంరక్షణ కోసం తమ సంస్థ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అనేక సేవా కార్యక్రమాలు సంస్థ ద్వారా జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా గ్రామంలో రోటరీ, ఆస్టర్ సౌజన్యంతో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం పేరుతో ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి సర్వే జరిపి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నారని, గ్రామంలో పూర్తయ్యాక మండలంలోని అన్ని గ్రామాలకు విస్తరిస్తామని, ఆ తర్వాత మండలం, జిల్లాలో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని విస్తరించి ప్రజలకు ఉచిత వైద్యపరీక్షలు, సేవలు అందిస్తామని బూసిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీమణి, రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా ప్రథమ మహిళ అన్నపూర్ణ, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యధుసింహరాజు,క్లబ్ భద్రాచలం రివర్ సైడ్ ప్రెసిడెంట్ ఎలక్ట్, ఆయుర్వేద వైద్యులు రమేష్ బాబు, పూర్వ అధ్యక్షులు మంగళగిరి హనుమంతరావు, సభ్యులు దేపంగి రామచంద్రరావు, ఉపాధ్యాయులు బందు బాలకృష్ణ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు సూరెడ్డి సంధారెడ్డి, బాదం అచ్చిరెడ్డిలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్ చైర్స్ వితరణ అందించిన జిల్లా ఎన్నారై కమిటీ




మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణపరిధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో దివ్యాంగులకు డిస్టిక్ ఎన్నారై కమిటీ నెంబర్ బయన్న బాబురావు చేతుల మీదుగా 15 మందికి వీల్ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు రూ 9 కోట్లతో ఎన్నారై జిల్లా కమిటీ సహకారంతో ఉచితంగా హాస్పిటల్లో, పాఠశాలలో, పేదరికం ని గుర్తించితోపుడు బండ్లు, కుట్టు మిషన్లు వితరణ అందజేశామని అదే విధంగా కరోనా కష్టకాలంలో హాస్పటల్లో కావలసిన వివిధ పరికరాలను సమకూర్చామని కోఆర్డినేటర్ బాబురావు తెలియజేశారు. పంపిణీకి సహకరించిన స్థానిక పూజారి, సామాజిక కార్యకర్త గిరిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నారై కమిటీ ప్రతినిధి టీచర్ తుక్కని శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, గుడిపూడి కోటేశ్వరరావు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు సామాగ్రి అందజేత...



సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గరీబ్ పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్లే విద్యార్థి విద్యార్థినులను అత్యధిక మార్కుల గ్రేడుతో ఉతీర్ణత సాధించాలని మార్గదర్శకాలు తెలియజేసి, బుధవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం,కొత్తగూడెం హెడ్ క్వార్టర్స్ యూనిట్ వారిచే పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమములో యూనిట్ ప్రెసిడెంట్ ఎల్ రాములు, సెక్రటరీ ఐ ఎం భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీలు వి జైన్,సి హెచ్ స్వామినాథం,జిల్లా కౌన్సిలర్ సి హెచ్ ఎల్ ఎన్ శాస్త్రీ తో పాటు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఎల్ లీలావతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళను హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదు

-నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన



అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – మహిళను హత్య చేసిన కేసులో ఇద్దరు ముద్దాయిలకు జీవిత ఖైదును విధిస్తూ గౌరవ కొత్తగూడెం జిల్లా ప్రధాన జడ్జి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పును వెలువరించారు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన కళ్యాణి అనే మహిళను 2019వ సంవత్సరం జనవరి 6వ తేదీన హత్యకు గురైనట్లుగా గుర్తించిన చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా దిష్టిబొమ్మలు విక్రయించడానికి చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి వచ్చిన పెండ్రాల ఐలయ్య అతని తండ్రి కోటయ్య, కళ్యాణి ల మధ్య తగాదా రావడంతో ఐలయ్య అతను తండ్రి కోటయ్య కలిసి కళ్యాణిని హత్య చేసి గుంటూరు పారిపోయినట్లుగా నిర్ధారణ అయ్యింది. ఈ మేరకు అన్ని సాక్ష్యాదారాలతో కోర్టులో పోలీసులు చార్జ్ షీట్ దాఖలు చేసారు. కోర్టులో విచారణ సందర్భంగా జడ్జి ప్రాసిక్యూషన్ తరపున 17 మంది సాక్షులను విచారించి నిందితులపై నేరం రుజువు కావడంతో ఇద్దరికీ జీవిత ఖైదును విధించారు. మహిళను హత్య చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పిపి మీరా ఫిర్దోష్, కోర్టు లైజన్ అధికారి వీరబాబు, హెడ్ కానిస్టేబుల్ లచ్చు, కానిస్టేబుల్ రామకృష్ణలను బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కేసు పురోగతిని తుది వరకూ సమీక్షిస్తూ, సాక్షులను ధైర్యంగా కోర్టులో హాజరయ్యేలా వ్యవహరించిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ లను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.



# విద్యార్థులు చదువులలో రాణించాలి- డిడి మణి యమ్మ



ఈ క్రమంలోనే విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి కనబరిచి పాఠశాలల్లో పరిధిలో జరిగే ప్రతి రంగంలో విద్యార్థులు విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ దిశలోనే క్రీడారంగంలో ఉన్నతమైన స్థానానికి చేరుకున్న విద్యార్థులను ఆమె అభినందించారు. జాతీయస్థాయిలోనే పార్కుల గండి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ క్రీడా అధికారి బొల్లిన గోపాలరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ, ఉపాధ్యాయులు బన్సీలాల్, పెంటయ్య, శంకర్, ప్రభాకర్, ఎస్ ఇందిరా, కే కృష్ణ, బాబురావు, రాందాస్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - ఐటీడీఏ ఆశ్రమ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు చదువులలో రాణించి ఉన్న ఊరుకు కన్న తల్లిదండ్రులకు చదువులు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఐటీడీఏ డిడి మణి యమ్మ అన్నారు. బుధవారం ఏహెచ్ఎస్ పార్కుల గండి ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిడి మణి యమ్మ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ పరిధిలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం బంగారపు బాటలు వేస్తుందని



# గడపగడపకు పోస్టల్ పథకాలు చేరాలి

## - పోస్టల్ ఐపీఓ సుచందర్



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - పోస్టల్ శాఖ అందిస్తున్న వివిధ పథకాలు గడపగడపకు తెలియజేయాలని ఐపీఓ సుచందర్ తెలియజేశారు. బుధవారం పినపాక మండలం సీతారాంపురం గ్రామంలో మణుగూరు సబ్ డివిజన్ పోస్టల్ ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ అందిస్తున్న పథకాలు ప్రజలందరికీ చేరాలని ఉద్దేశంతో ప్రతీ గ్రామపంచాయతీ పరిధిలో పోస్టల్ కార్యాలయం ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు. పోస్టల్ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను ఉద్యోగులు కచ్చితంగా చేరాలని ఆదేశించారు. తపాలా శాఖ కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రజలకు సేవలందిస్తోందన్నారు. తపాలా శాఖ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్న మొత్తాల పొదుపు, బీమా, సేవింగ్ బాండ్స్, బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మనీ ఆర్డర్లు, పాస్‌పోర్టు సేవలు, ఆధార్ సేవలు, పొదుపు ఖాతాల లావాదేవీలపై డిజిటల్ విధానంలో సేవలందించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. తపాలా సేవలపై గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నిరుపేదలకు తపాలా సేవలను అందుబాటులోకి తెస్తేనే గ్రామాల్లో ఉన్న పోస్టల్ కార్యాలయాల్లో శాఖను ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సీర్ సత్యనారాయణ, పోస్టల్ ఉద్యోగులు దీక్షితులు, సర్వేశ్వరరావు, శ్రీనివాసరావు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీకి ముందు టెట్ నిర్వహించాలి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - డీఎస్సీకి ముందు ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం టెట్ నిర్వహించి ఆరు నెలల సమయం పూర్తయిందని, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలి. కానీ నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం, ఎన్నికల హడావుడిగా డీఎస్సీ నోటిఫికేషన్ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున ఈ విషయాన్ని గ్రహించి డీఎస్సీ నోటిఫికేషన్ ముందు ప్రభుత్వం టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన టెట్ పరీక్షల్లో దాదాపు 3 లక్షల మంది అభ్యర్థులు టెట్ లో అర్హత సాధించలేకపోయారన్నారు. ప్రస్తుతం డిఈడి, బిఈడి సెకండ్ ఇయర్ విద్యార్థులు కూడా లక్ష మంది వరకు ఉన్నారు. ప్రస్తుతం టెట్ పరీక్ష కోసం నాలుగు లక్షల మంది అభ్యర్థులు టెట్ పరీక్ష కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వ వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరొకసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### మర్కోడు ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- జాతీయ సైన్స్ డె ను పురస్కరించుకుని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మర్కోడు లో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశము కూడా అగ్రభాగాన ఉంది అంటే సర్ సివి రామన్ గొప్ప కృషి దాగి ఉందన్నారు. రామన్ ఎఫెక్ట్ కనుకొనడం ద్వారా ద్రవపదార్థం పై కాంతి పరావర్తనం ఎట్ల చెందుతుందో అనే అంశాన్ని సాధించినాడే (రామన్ ఎఫెక్ట్) మనం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని దానికి గాను భారత ప్రభుత్వం వైజ్ఞానికా రంగంలో మొదటి నోబెల్ బహుమతి అదేవిధంగా భారతదేశం 1954లో భారత్ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు పొందిన సందర్భాన్ని గుర్తుచేసుకొని పిల్లలకు చక్కటి సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, రాంబాబు, సోమేశ్వరరావు, బాలకృష్ణ, వెంకన్న, వసంతరావు, వేల్పు రాంబాబు, జోగయ్య, రవిందర్, ముని కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ యూనిటీ జాతీయ మహాసభల ను జయప్రదం చేయండి.



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) మార్చి 3,4,5 తేదీలలో జరుగు సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ యూనిటీ జాతీయ మహాసభల ను జయప్రదం చేయాలని సి.పి.ఐ. ఎం.ఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బోర్ర ఎంకన్న, మండల కార్యదర్శి గొగ్గల వెంకటేశ్వర్లు . పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఈసం సమ్మన్న లు మాట్లాడుతూ మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరిగే సీపీఐ(యం.యల్) ప్రజాపంథా,పీసీసీ సీపీఐ (యం.యల్), సీపీఐ (యం.యల్) ఆర్.ఐలు నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా, నూతన ప్రజాతంత్ర విప్లవ సాధనే ధ్యేయంగా మూడు విప్లవ పార్టీలు ఐక్యమై "సీపీఐ (యం.యల్) మాస్ లైన్ అనే కొత్త పార్టీగా ఆవిర్భవించిందని, యూనిటి జాతీయ మహాసభల ను ఖమ్మంలో నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తున్న కుల, మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే మార్చి 3వ తేదీన ఖమ్మంలో వేలాది మందితో జరుగు భారీ ర్యాలీ, బహిరంగ సభ, 4,5 తేదీ లో జరిగే ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు జోగ సారన్న. ఎట్టి రాంబాబు. పూనం. రాంబాబు. బొమ్మల సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకే చెక్ పోస్ట్ లు ఏర్పాటు



## - తహసీల్దార్ సూర్య నారాయణ

పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు పినపాక మండలంలో రెండు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేశామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో, దుగినే పల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రవాణాపై గట్టి నిఘా పెట్టి చెక్పోస్ట్ వద్ద 24 గంటలు పర్యవేక్షిస్తున్నామని తెలియజేశారు. అనుమతులు లేకుండా ఇసుక మట్టి రవాణా చేస్తే మైనింగ్ వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

గురువారం 29, ఫిబ్రవరి 2024

## తునికాకు టెండర్లు నిర్వహించాలి

**- 50ఆకుల కట్టకు రూ 5 లు చెల్లించాలి.**

**-ఏఐకేఎంఎస్ డిమాండ్.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- తునికాకుల సేకరణకు తక్షణమే ప్రభుత్వం టెండర్లను నిర్వహించి, మోడెం నరికించాలని, 50ఆకుల కట్టకు రూ 5 లు చెల్లించాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం(ఏఐకెఎంఎస్) ప్రతినిధి బృందం బుధవారం ఇల్లెందు అటవీ శాఖాధికారి (ఎఫ్ఆర్ఓ)జి. నాగేశ్వరావు కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏఐకెఎంస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో గిరిజనులకు జీవనోపాధి అయిన తునికాకు సేకరణ కొరకు ప్రభుత్వం తక్షణమే టెండర్లు పూర్తిచేసి,మోడెం కొట్టించాలని డిమాండ్ చేశారు.ఇతర పనులకు గత రేట్లపైన అదనంగా30శాతం పెంచాలని,పెండింగ్లో ఉన్న బోనస్ను చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు ఎట్టి నరసింహారావు, మోకాళ్ళ కృష్ణ,ఎల్. చిన్నస్వామి, పూణెం కోటన్న,ఐఎఫ్టియు నాయకులు కొక్కు సారంగపాణి, గౌని నాగేశ్వరరావు, నరాటి వెంకన్న, డి.మోహన్ రావు పాల్గొన్నారు.

## పాల్వంచ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్, వర్కింగ్ మోడల్స్ లను ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుత. సైన్స్ యొక్క ప్రాముఖ్యతను నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వర రావు, సి ఇంఛార్జి నాగబాబు, ప్రైమరీ ఇంఛార్జి వర్ధిని, పిపిటి ఇంచార్జి శిరీష, విద్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నాయకుడు దాసరి శ్రీనివాస్ మృతి

**-ఘనంగా నివాళులర్పించిన ఉద్యమ నాయకులు.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ మలిదశ తెలంగాణా ఉద్యమ విద్యార్థి నాయకుడు దాసరి శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ యండీ మంజూర్, కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, ఉద్యమకారులు శ్రీపాద సత్యనారాయణ, బరగడి దేవదానం,ఉబ్బన శ్రీను, బొల్లం భాస్కర్, సురేష్, సమీ, రాజేష్, సుమంత్, మురళీకృష్ణ, అబ్దుల్, మౌలా, మల్లికార్జున్, రామకృష్ణా తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంజూర్ మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం అమరుల కుటుంబాల పట్ల, ఉద్యమకారుల పట్ల వివక్ష చూపినందుకు అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు అత్యంత దీనస్థితికి చేరాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డన్న నేతృత్వంలో అమరవీరుల కుటుంబాలనూ, ఉద్యమకారులనూ గుర్తింపునిచ్చి భరోసా కల్పించారు. ఈ నేపథ్యంలో చనిపోయిన యువకుడు మలిదశ తెలంగాణా ఉద్యమ విద్యార్థి నాయకుడు దాసరి శ్రీనివాస్ కుటుంబానికి పసి పిల్లలకూ సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

# నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి

**- తమ్మళ్ల మాణిక్యమ్మ మరణానికి కారణమైన వారందరికీ శిక్ష పడాలి..**

**-అరెస్టు చేయడంలో జాప్యంచేస్తున్న పోలీసులపై పలు అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి**

**-సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యదర్శి కొండ శరణ్**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) - తమ్మళ్ల మాణిక్యమ్మ మరణానికి కారణమైన నిందితులను అందరిని పోలీసులు వెంటనేఅరెస్టు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడారు. తమ్మల్ల మాణిక్యమ్మ ఇంట్లోకి అర్ధరాత్రి దుండగులు ప్రవేశించి కొట్టి చంపిన ఘటనలో తమ కుమారుడైన తమ్ముళ్ల రాజేష్ హెచ్ఎంటీవీ రిపోర్టర్ దుండగులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు గడుస్తున్న కొట్టి చంపిన నిందితులను అరెస్టు చేయకుండా పోలీసులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.పోలీసులు చేస్తున్న జాప్యం పట్ల ప్రజలకు పోలీసులపై ఉన్న అపారమైన నమ్మకం సన్నగిల్లుతుందని, భద్రాచలం పోలీసులు ఇప్పటిదాకా నిందితులను పట్టుకొని అరెస్టు చేయకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలుకూడ రేకెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.అరాచక శక్తుల వ్యక్తుల నుండి మహిళలకు రక్షణ లేకుండ పోతుందన్నారు. వెంటనే ఆ దుండగులను పట్టుకొని అరెస్టు చేసి భద్రాచలం పట్టణ ప్రజలకు, మహిళలకు దళితులకు పోలీసులు తిరిగి నమ్మకాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండ ఈ ఘటనపై పోలీసు వారు క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని మళ్లీ ఇలాంటి దుర్మార్గపు ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. మాణిక్యమ్మ మరణానికి కారణమైన వారిని అరెస్టు చేయడంలో పోలీస్లు నిర్లక్ష్యం వీడాలని, ఒక మహిళ వృద్ధురాలని కూడచూడకుండ అతికిరాతంగా కొట్టి చంపిన వారిని వెంటనే పట్టుకొని అరెస్టు చేసి శిక్షించకపోతే మహిళలసంఘాలు, విద్యార్థి సంఘాలు, దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాణిక్యమ్మకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు...ఈనెల 17న తమ్మల్ల మాణిక్యంను వృద్ధురాలని అత్యంత పాషవికంగా దాడి చేసి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోపిడీ చేసి ఆమెను తీవ్రంగా గాయపరిచి తల పగలగొట్టి పారిపోయిన దుండగులను సిసి ఫుటేజీల ద్వారా తన కుమారుడైన రాజేష్ గుర్తించి పోలీసులకు సమాచారం అందించిన పోలీసులు పట్టించు కోకపోవడంలో రాజకీయ ఒత్తిళ్లకు పోలీసులు లొంగిపోతున్నారా? లేకపోతే ఎందుకు నిందితులను పట్టుకోవడం లేదని పట్టణంలో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఒక విలేకరి తల్లికి రక్షణ లేకుండా పోయింది. ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు.ఇక సాధారణ ప్రజలకు పోలీసులు న్యాయమేమి చేస్తారని ప్రజలు అనుకుంటున్నట్టు సమాచారం ఉందన్నారు.. రక్షణ కరువైందని పట్టణంలో మహిళలు భయాందోళనలు గురవుతున్నారు. దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సందీప్, రాజేష్, మమత, ఈశ్వరి, లోకేష్, నారాయణ, కేశవ్, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం క్రైమ్ , సూర్య (మేజర్ న్యూస్) - ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయిన సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రామవరం లో గల ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు.

## చల్ల సముద్రం జడ్పీ హైస్కూల్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) - ఇల్లందు మండలంలోని చల్ల సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంబుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం క్రమంగా వార్షికోత్సవాలు నిర్వహించడం పట్ల పిల్లల తలిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థుల పట్ల వారు చదువుతున్న విషయమై శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులను బడికి పంపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నారో తెలుసుకుని అందుకు ఆ సబ్జెక్టులు పట్ల అభివృద్ధిని సాధించేందుకు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉందన్నారు. ఈ సందర్భంగా పిల్లలచే వారి జ్ఞానానికి సంబందించిన తెలుగు హిందీ ఆంగ్లము గణితం సైన్స్ సాంఘిక శాస్త్రం విషయాలలో తమ నైపుణ్యాలను ప్రదర్శించడం పట్ల తల్లిదండ్రులు చాలా సంతోషం వ్యక్తంచేసారు.ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చల్ల సముద్రం పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## బహిరంగ సభను జయప్రదంచేయాలని కోరుతూ ఇల్లందులో మోటార్ సైకిల్ ప్రదర్శన




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా మార్చి 3 వతారీకున ఖమ్మంలో జరుగు బహిరంగసభను జయప్రదంచేయాలని కోరుతూ బుధవారం ఇల్లందు పట్టణంలో మోటార్ సైకిల్ ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శన చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ నుండి ఆమ్ బజార్,జగదాంబ సెంటర్, గవర్నమెంట్ హాస్పటల్ నుండి కరెంట్ ఆఫీస్, పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ మీదనుండి గోవింద్ సెంటర్ వరకు నిర్వహించారు.ఈ ప్రదర్శనలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ హిందుత్వ ఫాసిస్ట్ శక్తులను ఎదుర్కోవాలంటే ఒక అఖిల భారత ఐక్య పార్టీ అవసరం ఎంతైనా ఉందన్నారు. మన మూడు కమ్యూనిస్టు విప్లవ సంస్థల ఐక్యత మహ సభ నిర్వహించనుండటం మనం వేస్తున్న ఒక ముందడుగు అని వారు అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియ మరింత బలపడి ఒక శక్తివంతమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీగా ఆవిర్భవిస్తుంది అన్నారు. మార్చి 3న జరిగే బహిరంగ సభకు అత్యధికంగా విప్లవ అభిమానులు ప్రజలు కార్మికులు కదలి బహిరంగ సభకు రావాలని, వారు పిలుపునిచ్చారు.ఈ ప్రదర్శనలో పార్టీ జిల్లా నాయకులు నాయిని రాజు, బుర్ర వెంకన్న,రేస్ బోస్,పార్టీ మాజీ కౌన్సిలర్ రేసు సరిత, పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ యాకూబ్ షావలి, గంగాధర భాస్కర్ ,మల్లెల వెంకటేశ్వర్లు,శేషయ్య,పాయం వెంకన్న,వేముల గురునాథం, ఎస్ డి.రంజాన్,వీరన్న,రఘు, కంబాల బిక్షపతి,రమేషు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## కైలా కుటుంబాన్ని పరామర్శించినా బిజెపి శ్రేణులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** అనారోగ్య కారణాలవల్ల ఇటీవల చనిపోయిన మండలంలోని రామ నర్సనగర్ గ్రామానికి చెందిన మాలోత్ కైలా కుటుంబాన్ని బిజెపి పార్టీ మండల శ్రేణులు బుధవారం పరామర్శించారు.మండల అధ్యక్షులు తుప్పతి మల్లికార్జున్ నేతృత్వంలో బిజెపి జిల్లా కార్యదర్శి బందారు నరేష్ తో కలిసి పరామర్శించి బిజెపి పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.అనంతరం మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో రమనరసయ్య నగర్ బూత్ అధ్యక్షుడు గుగులోత్ కుమార్, జోగు వీరభద్రం , గుగులోత్ అశోక్, సూర్యచంద్, ఆంగోత్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐదేండ్ల లోపు పిల్లలందరికి పోలీయో చుక్కలు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 28) మండలంలోని 0%--%5 లోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయాలని వైద్యురాలు డాక్టర్ శ్రేష్ట అన్నారు.బుధవారం పల్స్ పోలియో కార్యక్రమంలో కారేపల్లి హిహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యురాలు మాట్లాడుతూ మార్చి 3న ఫల్స్ పోలియో చుక్కలను నిర్దేశించిన స్థలాలలో వేయటం జరుగుతుందన్నారు.4,5వ తేదిల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలను వేయటం జరుగుతుందన్నారు. నూరు శాతం పల్స్ పోలియో విజయవంతం చేయటమే లక్ష్యంగా వైద్య సిబ్బంది పనిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పల్లె దావాఖానా వైద్యులు,సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జీవితంపై విరక్తి చెంది వృద్ధుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన పెనుబల్లి మండలంలో వెలుగు చూసింది. పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామానికి చెందిన పద్దం సోములు(71) గత కొంత కాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. మందులు వాడినా షుగర్ వ్యాధి నయం కాకపోవడంతో జీవితం పై విరక్తి చెంది మంగళవారం గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన భార్య కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎస్ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని వెంకటగిరి గ్రామం నందు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎదులపురం గ్రామ పంచాయతీకి సంబంధించిన చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ బెల్లం ఉమ పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ ఖమ్మం రూరల్ మండల మరియు రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి తదితరులు పాల్గొన్నారు..



## పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ నామ నాగేశ్వరరావు



కేంద్ర ప్రభుత్వానికి నామ విలువైన సూచనలు



కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఎంపీ నామ

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** పార్లమెంటరీ కమిటీ హాలులో కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ గంగ్వార్ అధ్యక్షతన బుధవారం జరిగిన పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఆఖరి సమావేశంలో కాగ్ అంశాలతో పాటు మహానగర్ టెలికాం లిమిటెడ్ ఎస్టేట్ మేనేజ్మెంట్ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసినట్లు కమిటీ సభ్యులు , బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని కమిటీ సమావేశాల్లోనూ ఎన్నో ముఖ్య అంశాలపై చర్చించి, కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేయగా ఆయా నివేదికలను పార్లమెంట్ కు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది 17వ లోక్ సభకు ఆఖరి పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశమని నామ తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ను నామ నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు తో పాటు పలువురు కమిటీ సభ్యులు , సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన సమాజాన్ని నిర్మిద్దాం:రాంసింగ్



ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు

సైన్స్ ఉపాధ్యాయురాలు ఉష కృషి అభినందనీయం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు జెడ్పి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్ట్ లు ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఇటీవల ఎన్జీసి వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో తల్లంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి లభించింది.ఈ సందర్భంగా బయాలజీ ఉపాధ్యాయురాలు తంగెళ్ళపల్లి ఉష ను ప్రధానోపాధ్యాయులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. తల్లంపాడు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టిన విద్యార్థులను కేవలం సైన్స్ డే రోజు మాత్రమే కాకుండా నిరంతరం పలు అభ్యసన కృత్యాలు,ప్రయోగాల ద్వారా సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించడం శుభపరిణామని టి. రామ్ సింగ్ అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెరిగేలా కృషి చేసిన ఉపాధ్యాయురాలు ఉషని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు సార్లు రాష్ట్రపతిగా చేసిన ఏకైక వ్యక్తి బాబు రాజేంద్ర ప్రసాద్

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబురాజేంద్ర ప్రసాద్ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**1950,1957 లో రెండు సార్లు రాష్ట్రపతిగా చేసిన ఏకైక వ్యక్తి గా బాబు రాజేంద్ర ప్రసాద్ నిలిచారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలియాజేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బాబు రాజేంద్ర ప్రసాద్ 61వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటాలకు పుల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేరాడని గుర్తు చేశారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి మహాత్మాగాంధీ మద్దతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని తెలిపారు.1946 ఎన్నికల తరువాత ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించాడని భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించాడని అన్నారు. 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడని 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత రాష్ట్ర పతిగా ఎన్నుకోబడ్డాడని ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా, ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ నేటికీ స్ఫూర్తి దాయకంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, దిరిసాల వేంకటేశ్వరరావు, భూక్యా బాలాజి నాయక్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ,%రా% సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, శంకర్ నాయక్, దివ్య, నూకారపు వేంకటేశ్వర్లు, గద్దం వెంకటయ్య, గాదర్ బాబు,వై శ్రీశైలం, అబ్దుల్ రహమాన్, దీపక్ నాయక్, సంపటం నరసింహారావు, మస్తాన్, బండి నాగేశ్వరరావు, మహమూద్, ఇబ్రాహీం, దోసపాటి కిరణ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ రేసులో అంజన్న

*కష్ట కాలంలో పార్టీకి, కార్యకర్తలకు అండగా నిలిచిన బీసీ యువనేత*

*బెదిరింపులకు తలొగ్గని నైజం..ఎన్నో ఇబ్బందులు సృష్టించిన ఎదరిని నైజం అతనిది..*

*పేదలకు చేయూత.. అనేక సేవా కార్యక్రమాలు చేసి గుర్తింపు..*

*తన గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర*



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** రాజకీయ కుటుంబంలో నుంచి వచ్చిన వాడు కాదు.. ఎవరి అండ లేదు. రాజకీయ గురువు లేదు.. ధనబలం లేదు... ఆయన జర్ని అంత పూల పానుపు కాదు.. ముళ్ళ పానుపు.. ఎన్నో ఆటుపోట్లను ఎదిరించాడు. రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా తలొగ్గలేదు.. అవినీతి మచ్చలేదు..అత్యంత పేద కుటుంబంలో జన్మించాడు..తన కాళ్ళపై నిలబడ్డాడు.. ఎన్నో ఇబ్బందులు ఇచ్చిన వెనుతిరుగులేదు.. ఉద్యోగం తీసేసి రోడ్డున పడేయాలని చూసిన తట్టుకొని నిలబడ్డాడు.. ఎన్నో రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన వెనుకాడలేదు..తను నిర్ణయించుకున్న లక్ష్యం కోసం ముందుకు సాగాడు..ఆయన నడిచిన బాట పూల బాట కాదు.. రాళ్ళు, రప్పల, ముళ్ళ బాట.. రక్తాలు కారుతున్న తన లక్ష్యం కోసం వెనకడుగు వేయలేదు.. పార్టీ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మంత్రులను సైతం ఎదిరించి కార్యకర్తలను కాపాడారు. ఆయనేవ్వరో కాదు.. పెంద్ర అంజయ్య(అంజన్న).. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీని నిలబెట్టిన వారిలో ఒకడు అంజన్న. ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గంలో గత పదేళ్ళుగా కాంగ్రెస్ పార్టీని కాపాడింది, కష్టపడి పార్టీని నడిపించిన అతికొద్ది మంది నేతల్లో పెంద్ర అంజయ్య ఒకరు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన పెంద్ర అంజయ్య అతి సామాన్య బీసీ కుటుంబంలో జన్మించి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కున్నాడు. 20సం జర్నలిస్ట్ గా పనిచేయడంతో పాటు 25ఏళ్ళ పాటు రాజకీయ అనుభవం కల్గిన ఉన్నారు. ఎన్నో ఆటుపోట్లను ఎదురుచూసిన ఆయన బీఆర్ఎస్ అధికార పార్టీ నేతలు అణిచివేసేందుకు కుట్రలు పన్నినా, కేసులు పెట్టించాలని ప్రయత్నం చేసినా, బెదిరింపులకు దిగిన అందరు లేదు, బెదరలేదు. పైగా పార్టీ చాలా క్లిష్ట పరిస్థితుల్లో కూడా మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సీనియర్ నేత ఎండీ హాఫీజుద్దిన్, యడవల్లి రాంరెడ్డి, మంకెన వాసు, రమేష్ రెడ్డి, లెనిన్, బాసు, మంచా, బొంగా, వీరభద్రం, రామారావు, శ్రీశైలం,శరత్, కిరణ్, మైసయ్య, శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు,లాంటి మరికొంతమంది నాయకులతో కలిసి పాలేరు నియోజకవర్గంలో పార్టీని నడిపించారు. ఆనాడు మంత్రి గా తుమ్మల నాగేశ్వరరావు పనిచేస్తున్న సమయంలో పార్టీ కోసం బయటకు వచ్చే వారే లేకపోయినప్పటికీ అంజన్న పదిమంది నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రధాన



నాయకత్వం లేకపోయినా పార్టీని నమ్ముకున్న వారికి సేవ చేస్తూ వచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో షాడో ఎమ్మెల్యే గా పనిచేసిన ఇంటూరి శేఖర్ ను ఎదుర్కొని ఆర్థికంగా, మానసిక ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఎదురొడ్డి నిలబడ్డ అంజన్నకు ఆ సమయంలో చాలా మంది ఇతర పార్టీల నాయకులు కూడా అంజన్న సాహసం చూసి అభినందించారు. అంతే కాకుండా అంజన్నకు మండల కమిటీ అధ్యక్షుడిగా నియమించాలని చాలా మంది కోరుకున్నారు. లేదంటే అధికారం రాగానే ఏదైనా మంచి పదవి వర్తిస్తుంది ఆశీర్వాదం చేసిన పరిస్థితులు చాలానే ఉన్నాయి.

**మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో అంజన్న....**

ఖమ్మం జిల్లాలోనే అతి ముఖ్యమైన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు భర్తీ చేసే సమయం వచ్చింది. మద్దులపల్లి, నేలకొండపల్లి మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవులు బీసీ రిజర్వేషన్ కావడంతో బీసీ నేతల్లో ఆశలు చిగురించాయి. అయితే రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసి క్లిష్ట సమయంలో కూడా పార్టిని గెలిపించిన వారిలో ఒకరైన పెంద్ర అంజయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఇంటూరి శేఖర్ ను ఎదుర్కొంటు పార్టీని కాపాడిన అంజన్నకు మద్దులపల్లి మార్కెట్ లేదా నేలకొండపల్లి మార్కెట్ కమిటి ఛైర్మన్ గా అవకాశం..? ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ముగ్గురు మంత్రులతో సత్సంబంధాలు ఉండటంతో పాటు మంత్రి పొంగులేటి కి అత్యంత సన్నిహితంగా మెలగడం తో పదవి వరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తనకు పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలను కూడా అడిగినట్లు సమాచారం. వారు కూడా అంజన్న పార్టీ కోసం కష్టపడ్డారని, ఆయనకు ఏ పదవి ఇచ్చినా మాకు అభ్యంతరం లేదని మంత్రికి చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. పాలేరు నియోజకవర్గంలోని అన్ని పార్టీల ప్రజలు కూడా అంజన్నకు పదవి వరించాలని, తద్వారా ఆయన కష్టానికి ఫలితం దక్కుతుందని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలోచించి పార్టీ కోసం కష్టపడిన వారికి పదవి ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలు కూడా అదే భావిస్తున్నారు. చూద్దాం.. అంజన్న విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.....



# ర్యాలీలో పాల్గొన్న భాదావత్



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** హైదరాబాద్ లో కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ర్యాలీలో కూసుమంచి మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్ అతని అనుచరులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలనీ కోరుతూ, బుధవారం 12 గంటలకు నిజాం చౌరస్తా నుండి నక్లేస్ రోడ్ లో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వరకు వారు బారీ ర్యాలీ ర్యాలీ చేపట్టారు .ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకేట అన్వేష్ రెడ్డి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, శ్రీమతి ఇందిరా శోభన్ వివిధ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

*ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో 100 ప్రయోగాలు*





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలం లోని బుద్ధారం ప్రాధమికొన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి 100 ప్రయోగాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు ఇటిక్యాల సురేష్ గాలి పీడన, అనువర్తన ప్రయగాఆలు, క్రాంతి ప్రయోగాలు, రసాయన చర్యలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.నీటి పై మంటలు,విద్యుత్ విశ్లేషణ, ఆయస్కాంత అనవర్తనాలు,వివిధ రకాలైన కృత్యాలు అనుగుణంగా విషయ నిపుణతను పెంచి ప్రయోగాలు చేశారు. సీ.వీ.రామన్ యెక్క కాంతి విక్షేపన ప్రయోగాన్ని చేసి చూపించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టి గా 100 ప్రయోగాలు ప్రదర్శించటం పట్ల పలువురు ప్రశంసించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సైన్స్ ప్రయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయుడు బీ.రామదాసు, ఉపాధ్యాయులు ఇటికల సురేష్,కే రాజకుమార్,ఈ రాజకుమారి, విద్యార్థులు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు

**కూసుమంచి సూర్యమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గల స్థానిక గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్శద్ అహ్మద్ సైన్సు ఉపాధ్యాయుల సమక్షంలో సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, భావి భారత పౌరులైన నేటి విద్యార్థులందరూ, భవిష్యత్ తరంలో సైన్స్ ఉనికిని పునికి పుచ్చుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా, మునుముందు ఎన్నో ఆవిష్కరణలకు మీరు ఇప్పటినుండే బాటలు వేసుకోవాలని, ఆకాంక్షించారు . ఆలోచన నీ ఆయుధమైతే మనసు మాత్రమే గెలుసుకోగలం . కానీ పుస్తకం నీ ఆయుధమైతే ఈ ప్రపంచాన్ని గెలవగలమని విద్యార్థులకు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతీయాజ్ అహ్మద్ , పాఠశాల ఇంచార్జ్ జాహ్నవి , ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్



శ్రీ పాపారావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



ఎంపీపీ ఆఫీసులో టాస్క్ ఫోర్స్ సమావేశం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** మండలంలోని 22 గ్రామాల్లో మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంను విజయవంతం చేసేందుకు పలు శాఖల అధికారులు, సిబ్బంది సమన్వంతో కృషి చేయాలని తహశీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ ఎల్ రాజు, మండల ప్రాథమిక వైద్యాదికారి డా. స్రవంతి లు కోరారు. బుధవారం ఎంపీపీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ బోనకల్ ను పోలియో రహిత మండలంగా మార్చేందుకు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మండలంలో ఐదేండ్ల లోపు పిల్లలు 2734 గా ఉన్నట్లు గుర్తించామని, వీరిలో 58 మంది మైగ్రేటరీగా గుర్తించామన్నారు. వీరికి పోలియో చుక్కలు వేసేందుకు గాను 22 గ్రామ పంచాయితీల్లో 29 పోలియో కేంద్రాలు, మొబైల్ టీంలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల కేంద్రమైన బోనకల్ తో పాటు అన్ని గ్రామాల్లో పల్స్ పోలియోపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ముఖ్యంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్యమైన కూడళ్లలో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే నెల 4, 5, తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, ఎంపీఓ శాస్త్రి, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ అక్కిశెట్టి వెంకటేశ్వర్లు, సీహెచ్ ఓ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

*'భాగం' పౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం: ఉపాధ్యాయులు*



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. పౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ విద్యార్థులకు వీటిని అందించారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు. బోనకల్, చిరునోముల, బ్రాహ్మణపల్లి, కలకోట ఆళ్లపాడు, మోటమర్రి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. భాగం సేవా ఫౌండేషన్ సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు కొనియాడారు. సేవా ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు, రాజేంద్రప్రసాద్, భాగం నాగేశ్వరరావు, గండమాల రాయప్ప, పారా వెంకటమోహన్‌రావు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్, శ్రీనివాస్ నగర్‌లో ఘనంగా సైన్స్ డే కార్యక్రమం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** నగరం లోని శ్రీనివాస నగర్ లో గల కాకతీయ స్కూల్ లో సైన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫక్రు, ఇంచార్జి షాహిన్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సైన్స్ డే కార్యక్రమం



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఈరోజు సైన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఇందుకుగాను పిల్లలు వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేశారు. ఈ ప్రాజెక్టులన్నిటిని ప్రిన్సిపాల్ పాఠశాలలో ఒక చిన్న ప్రదర్శనశాలగా కనపరిచారు. దీనికి ముఖ్య అతిథులుగా డాక్టర్ తేజ రెడ్డి( గైనకాలజిస్ట్) , డాక్టర్ స్వప్న (సైక్రియాటిస్ట్) విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలిగే విధంగా కొన్ని మంచి మాటలు తెలిపారు . మన యొక్క గొప్ప శాస్త్రవేత్త సర్ సి వి రామన్ గురించి, వారి యొక్క గొప్పతనం గురించి తెలియజేశారు. అలాగే పిల్లలు అందరూ కూడా భవిష్యత్తులో ప్రయోజకులు కావడానికి ఎలాంటి కృషి చేయాలో తెలియ చేశారు. ప్రతి ఒక్కరూ కృషితో, పట్టుదలతో ఒక మంచి స్థాయికి చేరుకోవాలని తెలిపారు. మాట్లాడినా అనంతరం పిల్లల యొక్క ప్రాజెక్టులను అతిథులు సందర్శించారు. ఇందులో ఎక్కువగా " వైర్లెస్ పవర్ ట్రాన్స్మిషన్ ఆన్ ఫ్యూచర్ రోడ్స్ ", రోబోటిక్ కార్", "ఫైర్ అలారం" " మిస్సైల్ లాంచర్ ", " హైడ్రాలిక్ లిఫ్ట్ బ్రిడ్జ్ ", "డ్రిప్ ఇరిగేషన్ సిస్టం", ని బాగా ఆకట్టుకున్నాయి. ఇందుకుగాను పిల్లలందరినీ అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ రామ్ ,ప్రైమరీ ఇన్చార్జి సుకన్య, సైన్స్ అధ్యాపక బృందం మణిమాల, మహేష్ ,మల్లికా మరియు విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ ఎగ్జామ్






**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్ ఫస్ట్ డే ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈఓ కె.రవిబాబు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 70 సెంటర్లలో ఎగ్జామ్ ను సిసి కెమెరాల పర్యవేక్షణలో పగడ్బంధీగా పరీక్ష జరిగినట్లు డీఐఈఓ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫస్ట్ ఇయర్ జనరల్,ఒకేషనల్ కలుపుకుని 19,499 మంది స్టూడెంట్స్ ఎగ్జామ్ రాయాల్సి ఉండగా,18599 మంది ఎగ్జామ్ కు అటెండయ్యారు. మిగిలిన 9 వందల మంది ఆబ్సెంటయ్యారు. వీరిలో జనరల్ ఎగ్జామ్ 16919 మంది రాయాల్సి ఉండగా,16286 మంది స్టూడెంట్స్ అటెండయ్యారు. మిగిలిన 633 మంది ఆబ్సెంట్ అయ్యారు. ఒకేషనల్ ఎగ్జామ్ 2580 మంది స్టూడెంట్స్ ఎగ్జామ్ రాయాల్సి ఉండగా,2313 మంది అటెండయ్యారు. మిగిలిన 267 మంది ఆబ్సెంట్ అయినట్లు రవిబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తిరుమలయపాలెం మండలంలోని పిండిప్రోలు లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసినట్లు రవిబాబు తెలిపారు. హెచ్ పీసీ,డీఈసి,ఫ్లైయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ ఎగ్జామ్ సెంటర్స్ ను విజిట్ చేసినట్లు పేర్కొన్నారు.

## స్టూడెంట్స్ ను పనిష్ చేసిన ఘటనపై విచారణ జరిపిన ఎంఈఓ

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** ఖమ్మం సిటీలోని బల్లేపల్లి ప్రైమరీ స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు స్టూడెంట్స్ ,సోమవారం స్కూల్ ఆవరణలో ఆడుకుంటూ స్టేజ్ ఎక్కినందుకు హై స్కూల్ కు చెందిన ఇద్దరు టీచర్లు మోకాళ్లపై పిరిడ్ మొత్తం కూర్చో బెట్టిన ఘటనపై బుధవారం ఎంఈఓ శ్రీనివాసరావు విచారణ జరిపినట్లు తెలిపారు. డీఈఓ సోమశేఖర శర్మ ఆదేశాల మేరకు విచారణ చేశామని అన్నారు. ఇద్దరు స్టూడెంట్స్ ను వేరుగా విచారణ జరపగా టీచర్లు మోకాళ్లపై కూర్చోబెట్టినట్లు తెలిపినట్లు ఎంఈఓ చెప్పారు. టీచర్లు మాత్రం మోకాళ్లపై కూర్చోబెట్టలేదు. పిరిడ్ అయిపోయే వరకు పక్కన కూర్చోమని మాత్రమే చెప్పినట్లు తెలిపారు. స్టూడెంట్స్,టీచర్ల వీడియో రికార్డ్ తో వేరుగా ఎంఈఓ విచారణ జరిపినట్లు సమాచారం. విచారణ జరిపిన రిపోర్ట్ ను ఉన్నతధికారులకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు. సోమవారం స్టూడెంట్స్ ను మోకాళ్లపై కూర్చోబెట్టిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ప్రైమరీ స్కూల్,హై స్కూల్ కొద్దీ స్థలంలోనే ఒకే కాంప్లెక్స్ లో ఉండటంతో టీచర్ల వివాదాలు చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విచారణకు వచ్చిన ఎంఈఓ కు వేయి గజాల ప్రభుత్వం స్థలం చూసి కొత్తగా ప్రైమరీ స్కూల్ నిర్మాణం చేయాలని టీచర్లు కోరారు.



## 59 వ డివిజన్ లో రూ:3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, సైడ్ డ్రెయిన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖు స్థాపన చేశారు. అనంతరం జీవో 58 ద్వారా క్రమబద్దీకరణ అయిన గృహాలకు ఇంటి నెంబర్ పత్రాలు అందజేశారు



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం













**ఖమ్మం సూర్య ప్రతినిధి.. :** ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామనఫిక్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెయిన్టేక్ కు 51 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ మెయిన్ టెక్ కి స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో జరిపిన ప్రాంగణ నియామకాలలో 51 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రెండు దఫాలుగా జరిగిన ఈ నియామక ప్రక్రియలో మొత్తం 384 మంది విద్యార్థులు పాల్గొనగా, రెండో రౌండుకు 175 మంది అర్హత సాధించారు. కాగా తుది రౌండ్లో 51 మంది ఉద్యోగాన్ని సాధించారని వారు తెలిపారు. టెక్నికల్ సపోర్ట్ ఇంజనీర్ గా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పై కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల లో చివరి సంవత్సరం విద్యార్థులు దాదాపుగా అందరూ ఉద్యోగాలు సాధించారని, ఇది తమకు గర్వకారణమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి ఉద్యోగంతో తమ కళాశాల నుండి వెళ్ళేలా ప్రణాళికలు చేసామని, తదనుగుణంగా విద్యార్థులకు కావలసిన ఉద్యోగ మెళకువలు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని తెలిపారు. హెచ్ సీ యల్ మరియు ఆక్సంచర్ వంటి బహుళ జాతి కంపెనీలకు క్లైంట్గా ఉన్న మెయిన్టిక్ టెక్నలజీస్లో తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం తమకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్కుమార్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇన్ఫోసిస్, టీ.సి.యస్. వంటి కంపెనీల నమూనా మౌకిక పరీక్షలను ఎప్పటి కప్పుడు విద్యార్థులకు శిక్షణను ఇవ్వడం తమకు అందివచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మెయిన్టేక్ హెచ్.ఆర్. కేశవరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా॥ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా॥ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## రేపటి తరం భవిష్యత్ మీ చేతుల్లోనే...



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ :** కాలాన్ని ఒడిసిపట్టి మనదైన లక్ష్యాలను ఛేదించటమే విజయం. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి.వెంకటరమణ రేపటి తరం భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి.వెంకటరమణ అన్నారు. బుధవారం ఖమ్మం టిటిడిసి బిల్డింగ్ మీటింగ్ హాల్ లో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్ వార్డెన్ల రెండురోజుల సదస్సు జరిగింది. ఈ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా వచ్చిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు అట్లూరి.వెంకటరమణ మాట్లాడారు. రేపటి జాతిని నిలబెట్టే నిర్మాతలను తయారుచేయాల్సిన గురుతర బాధ్యత వార్డెన్ల మీదే ఉందన్నారు. సామాజిక పరిస్థితుల మధ్య నుండి తమ జీవితాలను తీర్చిదిద్దుకోవటానికి వచ్చిన విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఎంతో కష్టపడి ఉద్యోగాలు సాధించిన మీ నేపథ్యమే విద్యార్థులకు విలువైన పాఠమని అన్నారు. చురుకైన విద్యార్థులను వెతికి పట్టుకుని సాన పెడితే,దేశానికి గొప్ప ఆస్తిగా మారి గురువులకు కీర్తి ప్రతిష్టలు తెస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డి.డి కస్తాల సత్యనారాయణ, కార్యక్రమ సమన్వయకర్త ఆనందకుమార్, వార్డెన్ల సంఘ బాధ్యుడు రుక్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం డి సి ఓను సన్మానించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పాలక వర్గం



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు బుధవారం జరిగిన పాలక్ వర్గ సమావేశానికి మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా మురళీధర్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఘనంగా సన్మానించారు మరియు పాలకవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.